# ది. 17-9-2011న ఏలూరు బి.ఎస్.ఎన్.ఎల్. జి.యం. ఆఫీసు ముందు నిరాహారదీక్ష

ఏలూరులో జనరల్ మేనేజరు మొండి వైఖరి, పక్షపాత వైఖర్ని నిరసిస్తూ బలవంతంగా 2009 సం॥లో అక్రమంగా బదిలీ చేసిన ఉద్యోగులను యదాస్థానాలకు బదిలీలు ఇవ్వాలనే డిమాండుతో, GMTD కార్యాలయం ఎదుట సెప్టెంబరు 17న ఒక్కరోజు నిరాహారదీక్షలో **సర్కిల్ కార్యదర్శి కా॥ కె. అంజయ్య పాల్గొన్నారు.** నిరాహారదీక్షా కార్యక్రమాన్ని సీనియర్ కార్యదర్శితో పాటు **సర్కిల్ ఉపాధ్యక్షులు కా॥ యం.బి. ప్రకాశ్, సర్కిల్ నిర్మాణ కార్యదర్శి కా॥ సిహెచ్. సత్యనారాయణ, ఏలూరు జిల్లా కార్యదర్శి కా॥ కె. వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు కా॥ పి. గంగయ్య, సీనియర్ కార్యకర్త కా॥ జి. నాగేశ్వరరావు** పాల్గొన్నారు. వారికి మద్దతుగా ఇంకా 70 మంది కార్యకర్తలు ధర్నా చేశారు. ఇంకా కార్యక్రమంలో **సర్కిల్ యూనియన్ పాట్రన్ కా॥ మల్లిశెట్టి, గుంటూరు జిల్లా కార్యదర్శి కా॥ కె. పూర్ణచంద్రరావు, రాజమండ్రి జిల్లా కార్యదర్శి కా॥ బి. సురేంద్రనాథ్** పాల్గొని మద్దతు ప్రకటించారు.

ఏలూరు జనరల్ మేనేజరు పక్షపాత, మొండివైఖరి నశించాలని, చీఫ్ విజిలెన్స్ కమీషన్ నిబంధనల మేరకు ఏలూరు జనరల్ మేనేజరుని అచ్చట నుండి బదిలీ చెయ్యాలని, బదిలీలలో అవినీతిని నివారించాలని, 2009 సం॥లో బదిలీ చేసినవార్ని యదాస్థానాలలో బదిలీలు ఇవ్వాలని నినాదాలు చేశారు.